SET - I **సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)** IX 01T(A)

**ప్రథమ భాష - తెలుగు**

**పేపర్ - 2**

**పార్టు - ఎ & బి**

**తరగతి: 6** **(గరిష్ఠ మార్కులు: 40 )** **సమయం: 2.45 గం॥**

## మూల్యాంకన సూచనలు

**I. అవగాహన – ప్రతిస్పందన ఒక పద్యాన్ని పూరించవలెను.**

అ) **అక్షర దోషాములేకుండా పూరించినచో, పాదభంగం లేకుండా వ్రాసినచో 5 మార్కులు ఇవ్వవలెను**

**ఒక్కొక్క పాదానికి 2 మార్కులు ఇవ్వవలెను.**

**ఎన్నిపాదములు పూర్తిచేసిన అన్ని 2 మార్కు చొప్పున ఇవ్వవచ్చును.**

1) ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియముఁదన మనంబున కగుదా.
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్.

(లేదా)

పరహితము లేని సంపద
ధర నెవ్వడు గూర్చెనేని దక్కక పోవున్
మురిపెంబున జుంటీగలు
మరి కుదువక గూర్చు తేనె మార్గము సుమతీ!

ఆ) పరిచిత గద్యాన్ని ననుసరించి ప్రశ్నలకు జవాబులు వ్రాయవలెను. ఒక్కొక్క ప్రశ్నకు ఒక మార్కు . 4 × 1 = 4 మా॥

2) బయటకు రమ్మని పిలిచింది కాకి.

3) మడుగులోనుంచి వచ్చిన జంతువు తాబేలు.

4) జింక భయముతో పరిగెత్తుతూ స్నేహితుల దగ్గరకు వచ్చింది.

5) తగిన విధంగా ప్రశ్న వ్రాసినచో మార్కు ఇవ్వవలెను

ఇ) అపరిచిత గద్యం – జవాములు 4 × 1 = 4 మా॥

6) దశరథుడు మంత్రులతో, గురువులతో, ప్రజలతో సమావేశమయినాడు.

7) శ్రీరాముడు సీతాదేవిని వివాహము చేసుకున్నాడు

8) శ్రీరాముని సోదరులు– లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు.

9) తగిన విధముగ ప్రశ్నతయారు చేసిన చో మార్కులు ఇవ్వవలెను.

ఈ) **పరిచిత పద్యం – జవాబులు**

10) మంత్రులు, ఉపమంత్రులు, సామంతులు, మహామంత్రులు గంపలతో అర్పించినారు.

11) విలువైన వస్తువులు కెంపులు, మణులు

12) గుడి గంటలు

13) తగిన విధముగా వ్రాసినచో ప్రశ్నకు ఒక మార్కు ఇవ్వవలెను.

ఉ) **అపరిచిత పద్యం – జవాబులు**

14) నారికేళము.

15) సలలితముగ నారికేళ సలిలము భంగిన్.

యరచన:

16) కరిమ్రింగిన వెలగ పండువలె.

17) తగిన విధముగా వ్రాసినచో ఒక మార్కు ఇవ్వవలెను.

**వ్యక్తీకరణ – సృజనాత్మకత**

అ) లఘుప్రశ్నలకు 2 లేక 4 వాక్యములలో జవాబువ్రాసినచో 2 మార్కులు ఇవ్వవలెను.

18) స్వాతంత్ర్యపు జెండా కవి దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి

కాలం:1897 –1980

రచనలు : కృష్ణ పక్షం, ఊర్వశి

బిరుదులు : కళాప్రపూర్ణ, పద్మ భూషణ్

19) తల్లిదండ్రుల చెప్పిన మాటలు వింటూ వారిని గౌరవించుట.

తల్లిదండ్రులు ఏపని చెప్పినా ప్రేమతో చేస్తాను.

ఇంటిపనులలో అన్ని విధములుగా సహాయం చేస్తాను.

తల్లిదండ్రులకు కష్టము కల్గినప్పుడు వారిని భాధించ కుండా తగిన విధముగా సహాయం చేస్తాను.

ఈ పైన చెప్పినవి కాకుండా సంధర్భానుసారము విద్యార్థులు వ్రాసిన వాటికి మార్కులు ఇవ్వవచ్చును.

ఆ) క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఒక్కొక్క జవాబులు వ్రాయవలెను. 20, 21, 22 ప్రశ్నలకు. ప్రతి ప్రశ్నకు అనుగుణముగా జవాబు 8 లేక 10 వాక్యములలో అర్థవంతముగా దోషరహితముగా వ్రాసినచో ఒక్కొక్క పాయింటుకు ఒక మార్కు చొప్పున ఇవ్వవలెను.

20) 1) మన స్వాతంత్ర్యం జెండా ఎగరేయండి
2) ఆకాశమంతటా జెండా రెపరెపలాడాలి.
3) వినువీథులంటేట్లుగా ఎగరెయ్యాలి.
4) ఇది మనందరి జెండా
5) ఎందరో వీరులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి సాధించినందుకు గుర్తు.
6) జెండాని చూసినపుడు మన దేశస్తులకుకొత్త ఉద్వేగం,కొత్త ఉత్సాహం పుడుతుంది.
7) బీదవాళ్ళు దురదృష్టవంతులు నియంతలు లేని కొత్తప్రపంచం, కొత్తకాలం రావాలి.
8) సమాన సంస్కృతిశోభిల్లే నవీన కాంతి భారతదేశం నిండా ప్రసరించాలి.

(సూచన: ఈ పై పాయింట్లుగాకుండా పాఠమునకు తగిన విధముగా వ్రాసిన వాటికి కూడా మార్కులివ్వవచ్చును)

(లేదా)

1) ఒక దేశం, అందులో ఒక నగరం
2) నగరంప్రక్కనే నది, నదికి ప్రక్కన కొండ.
3) కొండపైన గుడి. గుడి ముందర గోపురం.
4) గోపురానికి గల గంటలు శివరాత్రినాడు వాటంతటవే మోగుతాయి అదే ఆ గుడిలోని వింత.
5) ఆ గంటలు గుడిలో దేవుని దయను చాటి చెబుతాయి.
6) మానవత మరుగున పడి సమత, మమత అంతరించాయి.
7) కోటీశ్వరులు వరహాలు స్వామికి సమర్పించినా గంటలు మోగలేదు
8) ఇద్దరు పిల్లలు అవ్వకు చేసిన సేవకు గుడి గంటలు వాటంతట అవే మోగాయి.

21) 1) ముసలి తల్లిదండ్రులు కొడుకులు ఇద్దరు.
2) అంతా ప్రేమ, అభిమానాలు లేనివారు.
3) పెద్దకొడుకు తల్లిదండ్రులును వదిలిపెట్టి భార్యబిడ్డలతో ఎక్కడికో వెళ్లిపోయాడు.
4) 6 నెలలైన అతీ గతీ లేదు.
5) చిన్న కొడుకు మిలటరీలో చేరతానని ఏమైనాడో తెలీదు.
6) తల్లిదండ్రులను దిక్కులేని వారుగాచేసారు.
7) పరమ స్వార్థపరులు.
8) తల్లిదండ్రులు ఎలా ఉన్నారో అని కూడా తెలుసుకోలేని అజ్ఞానులు.

(సూచన: పాఠ్యాంశానికి అనుగుణంగా ఏ పాయింట్లు వ్రాసినా మార్కులివ్వవలెను)

(లేదా)

1) చిత్రాంగుదు అనే జింక.

2) ఎన్నో అపాయాలను ఎదుర్కొని బయట పడింది.

3) ఆరునెలల వయసులో ఒక వేటగాడి ఉచ్చులో చిక్కుకుంది

4) జింకను దేశ రాజ కుమారునుకు కానుకగా ఇచ్చాదు.

5) రాజ భవనం నుండి వీధిలో తిరుగుతూ ఉంటే కొందరు పిల్లలు మందుకు తరిమారు.

6) అంతః పురస్త్రీలు జింకను రాజ కుమారుని పడక ఇంటి దగ్గర స్తంభానికి కట్టేశారు.

7) జింక మీద వాన చినుకులు పడి, చల్లని గాలి వీచినపుడు దానికి అడవిలోని స్నేహితులు గుర్తుకు వచ్చారు.

8) రాజకుమారుడు దానిని అడవిలో విడిచిపెట్టాడు.

22) 1) విక్రమార్కుడి స్థానంలో నేనుంటే ధైర్యము చేసేవాడిని కాదు. 2 మా॥

2) సాహసం నాకు లేదు. 1 మా॥

3) పాడుబడిన దేవాలయం ముందున్న చెట్టు మీదున్న రాక్షసుడిని చూసి పారిపోయేవాడి ని కాదు. 2 మా॥

4) పాములంటే నాకు భయము లేదు. 1 మా॥

5) హిమాలయాలలోని శ్రీదత్తుని ఆశ్రమానికి వెళ్లేవాడిని కాదు. 1 మా॥

6) సిద్ధులతో వెళ్లమని సలహా ఇచ్చేవాడిని. 1 మా॥

(లేదా)

1) అన్ని మతాలవారు ఆనందోత్సాహలతో జరుపుకొనేది. 1 మా॥

2) హిందువులు శ్రీరామనవమి, విజయదశమి, వినాయకచవితి. 2 మా॥

3) ముస్లింలు రంజాన్, మొహరం, బక్రీద్. 2 మా॥

4) రంజాన్ పవిత్రమాసం.

5) క్రైస్తవులు క్రిస్టమస్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ 2 మా॥

6) భక్తి, ప్రేమ, సహన్నాన్ని ప్రబోధిస్తాయి.

(సూచన: ప్రశ్నకు అనుగుణంగా ఏ పాయింట్లు వ్రాసినా మార్కులివ్వవలెను)

23) మొక్కలు నాటే కార్యక్రమం గూర్చి లేఖ.

స్థలము, తేది –1 మా॥

సంబోధన – 1 మా॥

విషయము – 5 మా॥

ముగింపు – 2 మా॥

మొత్తం 8 మార్కులు

(లేదా)

1) మా పాఠశాల చాలా విశాలమైనది మరియు అందమైనది.

2) మా పాఠశాలలో ఆటస్థలము ఉన్నది.

3) మా పాఠశాలలో ఉపాధ్యాయులు ఆదర్శవంతులు.

4) మా పాఠశాలలో అందమైన తోట ఉన్నది.

5) మా పాఠశాలలో గ్రంథాలయమున్నది.

6) మా పాఠశాలలో DCR తరగతులు కూడా జరుగుతాయి

(సూచన: పాఠశాల గురించి ఏవైనా 4 పాయింట్లు వ్రాసినా మార్కులివ్వవలెను)

## పార్టు - బి

| | | |
|---|---|---|
| 24. | బి | లోకం |
| 25. | సి | శరీరము |
| 26. | ఎ | స్నేహం, మైత్రి |
| 27. | ఎ | లేఖ, జవాబు |
| 28. | డి | అశాంతి |
| 29. | సి | బాస |
| 30. | ఎ | కథ |
| 31. | సి | షష్ఠి |
| 32. | బి | విశేషణం |
| 33. | ఎ | మేన+అల్లుడు |
| 34. | బి | సమాపక క్రియ |
| 35. | సి | సామాన్య |
| 36 | డి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 37 | ఎ | 3 |
| 38 | డి | త్త |
| 39 | ఎ | భూతకాలం |
| 40 | సి | క, చ, ట, త, ప |
| 41. | బి | అన్నం |

42, 43 అర్థవంతముగా వ్రాసిన వాక్యములకు మార్కులు ఇవ్వవలెను

SET - I **సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)** IX 01T(A)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 2

## పార్టు - ఎ & బి

**తరగతి: 7** **(గరిష్ఠ మార్కులు: 40 )** **సమయం: 2.45 గం॥**

---

## మూల్యాంకన సూచనలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

పద్యపూరణ - భావము

అ) ♦ పద్యం పాద భంగం లేకుండా పూరించినందుకు 4 మార్కులు ఇవ్వవలెను

♦ అక్షర దోషాలకు ఒక్కొక్క దానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 2 మార్కులు కంటే తగ్గించరాదు.

♦ పాదభంగం చేస్తూ విద్యార్థి రాసినట్లయితే ఒక్కక్క పాదానికి 1/8 చొప్పున గరిష్ఠంగా 2 మార్కుల కంటే తగించరాదు.

♦ పద్యయం భావం అర్థవంతంగా రాసినందుకు 4 మార్కులు ఇవ్వవలెను.

1) మొదలంజూచినఁగడు గొప్ప పిదపఁగుఱుచ
యాది గొంచెము తర్వాత నధికమగు చుఁ
దనరు, దినపూర్వ పరభాగ జనితమైన
ఛాయ పోలికఁ గుజన సజ్జనుల మైత్రి

భావం: చెడ్డవాళ్ళ స్నేహం, ఉదయంపూట నీడలాగ మొదట ఎక్కువగా ఉండి క్రమక్రమంగా తగ్గిపోతుంది. మంచివాళ్ళతో స్నేహం, సాయం కాలపు నీడ లాగ మొదట చిన్నదిగా ఉండి క్రమక్రమంగా పెరుగుతూ వస్తుంది. బుద్ధిమంతుడు ఏది మంచిదో తెలుసుకోవాలి.

కలిమిగల లోభి కన్నను
విలసితముగఁబేద మేలు వితరణియైనన్
చలిచెలమ మేలు కాదా
కులనిధి యంభోధికన్న గువ్వల చెన్నా!

భావం: ఓ గువ్వల చెన్నా! ధనికుడైన పిసినారి కంటే దానగుణ మున్న పేదవాడే మేలు. అనంత జలరాశి గల సముద్రుడి కంటే మంచి నీరున్న గొయ్యి మేలు కదా!

ఆ) **పరిచిత గద్యం** 4 × 1 = 4 మా॥

2) భీష్మ పితామహుడు

3) ధర్మరాజు

4) అశ్వమేధ యాగం

5) ఏదైనా అర్థవంతమైన ప్రశ్నకు మార్కు కేటాయించవలెను.

ఇ) **అపరిచిత గద్యం –** 4 × 1 = 4 మా॥

6) చీమ

7) పావురమును

8) రక్షించుట/ రక్షింపబడింది

9) ఏదైనా అర్థవంతమైన ప్రశ్నకు మార్కు కేటాయించాలి.

ఈ) **పరిచిత పద్యం –**

10) పుత్తడి గలవాని/ ధనవంతుని

11) పేదవాని యింట

12) వసుధ

13) ఏదైనా అర్థవంతమైన ప్రశ్నకు మార్కు కేటాయంచవలెను.

ఉ) **అపరిచిత పద్యం**

14) కన్నతల్లి మనసు

15) తల్లిదండ్రులు

16) నాన్న పనులు

17) ఏదైనా అర్థవంతమైన ప్రశ్నకు మార్కు కేటాయించవలెను.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

అ) అర్థవంతమైన జవాబు వ్రాసినచో మార్కులు ఇవ్వవలెను.

18) కవి పేరు : గుర్రం జాషువా 2మా॥

కాలం:20 వ శతాబ్దం

రచనలు : గబ్బిలము, ఫిరదౌసి..........

బిరుదులు : కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి

19) ఆకలితో ఉన్న వృద్ధుని సాదరంగా ఆహ్వానించాడు. 2 మా॥

ముందుగా తన భాగాన్ని కేటాయించి, అనంతరం భార్య, కుమారుని భాగం మరియు కోడలు భాగాన్ని వడ్డించి తృప్తిపరిచాడు.

20) **వ్యాసరూప ప్రశ్నలు.........** **8 మా॥**

అర్థవంతమైన సమాధానములకు మార్కులు కేటాయించవలెను.

భావ యుక్త ప్రకటన, స్వేచ్ఛను విద్యార్థిపరంగా, ఆలోచించి మార్కులు కేటాయించవలెను.

పత్రికలు ప్రభుత్వమునకు ప్రజలకు మధ్యవారధులుగా ఉంటాయి.

ప్రజాస్వామ్యమును రక్షించును

ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాబడును.

.......................

.........................

(లేదా)

మనసు చిగురించేటట్లు శిల్పాలు చెక్కావు.

నిదురబోతున్న బొమ్మలకు ఉలిని తాకించి బయటకు పిలిచావు.

అజంతా గుహలలో నీ నైపుణ్యం తలెత్తుకుంది.

తెల్లరాతిలోఅప్సరసలను సృష్టించ గలవు.

...............

అర్థవంతమైన సమాధానమునకు మార్కులు కేటాయించవలెను.

భాష భావ ప్రకటనకు ఉపకరించును

పద సంపదను పెంచుటకు ఉపకరించును

తెలుగు భాష అజంత భాష

ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని దీనికి పేరు.

ప్రాచీన మైన భాషలలో తెలుగు భాష ఒకటి.

ఏవైనా. 4 అర్థవంతమైన వాక్యములకు మార్కులు కేటాయించవలెను.

(లెదా)

సక్తుప్రస్థుడు ధర్మబుద్ధి కలవాడు.

పరిసరాలలోని చేలలో ధాన్యపు గింజలు ఏరి తెచ్చుకొని దంచి పిండి చేసుకొని వండుకొని తినేవారు. పది రోజులుగా తిండి లేక పస్తులు ఉన్నారు.

వీరిని పరీక్షించుటకు ఓ వృద్ధుడు వచ్చాడు. తాను ఆకలితో బాధపడుచున్నట్లు చెప్పి వారికి దొరికిన ఆహారాన్ని అడిగాడు.

సక్తుప్రస్థుడు ఏమాత్రం సంకోచించకుండా ముందుగా తన భాగం తరువాత తన కుటుంబ సభ్యుల భాగాన్ని అతిథికి ప్రేమగా పంచాడు. సక్తుప్రస్థుని నిస్వార్థమైన అతిథి మర్యాదకు ధర్మదేవత సంతోషపడింది..........

22) 1) నేను నా వేసవి శెలవులు మా తాతయ్యగారి ఇంట్లో గడిపాను.
విద్యార్థుల భావ ప్రకటనకు ప్రాధాన్యత కేటాయించవలెను. అర్థవంతమైన సమాధానమునకు మార్కులు కేటాయించవలెను.

(లేదా)

పరిస్థితుల ప్రభావంతో కృష్ణుడు వంటివారు అనేకమంది మనప్రాంతంలో ఉన్నారు.
వారిని గుర్తించి సమస్యలు తొలగించే ప్రయత్నం చేయాలి.
అర్థవంతమైన సమాధానమునకు మార్కులు కేటాయించవలెను. దోష రహిత సమాధానములకు మార్కులు కేటాయించవలెను.

24) స్థలం, తేదీకి ఒక మార్కు
సంబోధనకు 2వ మార్కు
విషయమునకు 4 మార్కులు
ముగింపునకు 1 మార్కు
చిరునామా 1 మార్కు

(లేదా)

అవయవ హీనులను చూసి హేళన చేయరాదు.
సజ్జనులతో స్నేహం చెయ్యవలెను
ఆపదలు వచ్చినపుడు ధైర్యంగా ఉండాలి.
పుస్తకాలను పవిత్రంగా భావించాలి
.............
అర్థవంతమైన సూక్తులకు మార్కులు కేటాయించవలెను.

## పార్టు - బి

24. సి - శక్తి
25. బి - భూమి
26. ఎ - సజ్జనులు
27. బి - సత్యం
28. ఎ - కలిమి-ఐశ్వర్యము
29. బి - ఆకు-గుంపు
30. సి - పొత్తము
31. ఎ - భక్తి
32. సి - ద్వితీయ
33. ఎ - ఎవరికి+ఎంత
34. సి - ద్వంద్వ
35. డి - విశేషణం
36 సి - ద్విరుక్తటకార సంధి
37 ఎ - సామాన్య
38 బి - కొట్టిన పిండి
39 ఎ - తల్లి- గురువు
40 బి - తలపండినవాడు
41. ఎ - సోమనాథ్రి

42, 43 అర్థవంతముగా వ్రాసిన వాక్యములకు మార్కులు ఇవ్వవలెను

SET - I

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)

VIII 01T(A)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి: 8 | (గరిష్ఠ మార్కులు: 80 ) | సమయం: 2.45 గం॥

---

## మూల్యాంకన సూచనలు

మార్కులు : 60 | పార్ట్ - ఎ | సమయం : 2 గంటలు

**I. అవగాహన - ప్రతిస్పందన**

**1. పద్యపూరణ - భావం**

అ)
- పద్యం పాదభంగం లేకుండా పూరించినందుకు 4 మార్కులు ఇవ్వవలెను.
- అక్షరదోషాలకు ఒక్కొక్క దానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 2 మార్కులకంటే తగ్గించరాదు.
- పాదభంగం చేస్తూ విద్యార్థి రాసినట్లయితే ఒక్కొక్క పాదానికి 1/8 చొప్పున గరిష్ఠంగా 2 మార్కుల కంటే తగ్గించరాదు.

ఆ)
- పద్య భావం అర్థవంతంగా రాసినందుకు 4 మార్కులు ఇవ్వవలెను.
- అక్షర దోషాలకు ఒక్కొక్క దానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 2 మార్కుల కంటే తగ్గించరాదు.
- సరైన విరామ చిహ్నాలు పాటించనట్లయితే ఒక్కొక్క దోషానికి 1/8 మార్కుల చొప్పున గరిష్ఠంగా 2 మార్కుల కంటే తగ్గించరాదు.

1. ఆయత పక్షతుండహతి నక్కుల శైలము లెల్లనుగ్గుగా
జేయు మహాబలంబును బ్రసిద్ధియుంగలనాకు నీ పనిం
బాయక వీపునం దవదు బాముల మోవను, వారికిం బనుల్
సేయను నేమి కారణము సెప్పుము దీని బయోరుహాననా!

**భావం:** పద్మం వంటి ముఖం గల తల్లీ! విశాలమైన రెక్కలతో, వాడి అయిన ముక్కుతో కుల పర్వతాలన్నిటినీ పిండిగా చేయగల గొప్పబలం, కీర్తిగల నేను, నీచమైన పాములను ఎల్లకాలం వీపు మీద మోయడానికి, వాటికి సేవలు చేయడానికి గల కారణమేమిటో చెప్పు.

(లేదా)

భూషలుగావు మర్త్యులకు భూరి మయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్

భూషలు గావు పూరుషుని భూషితుజేయు బవిత్రవాణి, వా
గ్భూ షణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్

**భావం:** బంగారు హారాలు ధరించడం, సిగలో పువ్వులు పెట్టుకోవడం సుగంధ ద్రవ్యాలు వాడడం, పన్నీటితో స్నానం చేయడం, మొదలైనవి మానవుడికి అలంకారాలు కావు. సంస్కారవంతమైన మాటే నిజమైన అలంకారం. మిగిలిన అలంకారాలు నశించిపోయేవే.

**పరిచిత గద్యం:**

2. వివాహం నిరాడంబరంగా జరగడాన్ని సంఘం హర్షించదు.
3. హెచ్చుతగ్గులు
4. దురాచారాలని రచయిత ఉద్దేశ్యం
5. ఐచ్ఛికం (అర్థవంతమైన ప్రశ్న అయి ఉండాలి)

**సంభాషణ:**

6. జయంతి
7. రంప విప్లవోద్యమం
8. పద్మావతి, పూజిత, హరిత ల మధ్య సంభాషణ జరిగింది.
9. నివాళులు అర్పించడం.

**పరిచిత పద్యం:**

10. చదివిన చదువు జీర్ణమైతే మనసు పరిపక్వమౌతుంది.
11. చదువు, తిండి జీర్ణం కాకపోతే చెడును కలిగిస్తాయి.
12. మిత్రుడు
13. ఐచ్ఛికం (అర్థవంతమైన ప్రశ్న అయి ఉండాలి)

**అపరిచిత పద్యం:**

14. కార్యాలోచనము
15. ఆచారములు
16. బ్రోచినదొర నింద సేయుబోకుము
17. ఐచ్ఛికం (అర్థవంతమైన ప్రశ్న అయి ఉండాలి)

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)

**లఘు ప్రశ్నలు**

18. "ప్రతిజ్ఞ" గీతం కవి శ్రీరంగం శ్రీనివాసరావు. కాలం 20వ శతాబ్దం.
    రచనలు: ఖడ్గసృష్టి, మహాప్రస్థానం (ఏవేని రెండు రచనలు చాలు)
19. రచయిత తాను చూసిన ప్రదేశాన్ని గురించి వర్ణించే రచన యాత్రారచన. దీనిలో ఆ ప్రదేశం

ప్రత్యేకత, ప్రకృతి, రామణీయకత, చరిత్ర వంటి అంశాలుంటాయి. రచయిత ఆత్మాశ్రయ శైలిలో భావాలను తెలియజేస్తాడు.

**వ్యాసరూప ప్రశ్నలు– సూచనలు**

1) ప్రతీ పాయింటుకు 1 మార్కు చొప్పున ఇవ్వాలి.
2) అక్షర దోషాలకు ఒక్కొక్క దానికి 1/8 మార్కుల చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 2 మార్కులకు మించి తగ్గించరాదు.
3) సరైన విరామ చిహ్నాలు పాటించి, అర్థవంతంగా జవాబులు ఉన్నాయో లేదో పరిశీలించాలి.

20. "సమర్థులైన కుమారులు తల్లిదండ్రుల కష్టాలను తొలగిస్తారు" అనేది గరుత్మంతుడు నిజం చేశాడు.

1) తల్లి దాసిగా ఉండటానికి కారణాలను గరుత్మంతుడు తల్లిని అడిగి తెలుసుకున్నాడు.
2) దాస్యం పోగొట్టే ఉపాయాన్ని చెప్పమని గరుత్మంతుడు నాగులను కోరాడు.
3) నాగులు అమృతాన్ని తెచ్చి ఇవ్వమని గరుత్మంతుని కోరారు.
4) గరుత్మంతుడు తల్లి అనుమతితో అమృతం తేవడానికి బయలుదేరాడు.
5) గరుత్మంతుడు ఉల్కలాగా ప్రయాణిస్తూ స్వర్గం చేరుకున్నాడు.
6) అమృతాన్ని రక్షిస్తున్న భయంకర సర్పాల కళ్ళను దుమ్ముతో కనబడకుండా చేశాడు. వాటి తలలను తొక్కిపట్టాడు.
7) అమృతాన్ని తెచ్చి పాములకు ఇచ్చాడు.
8) నాగులతో "అమృతాన్ని మీకు ఇచ్చాను. దీనితో నా తల్లి దాస్యం తొలగిపోయింది". అన్నాడు.

(ఇలా అర్థవంతంగా 8 వాక్యాలు రాస్తే మార్కులు ఇవ్వవలెను)

(లేదా)

కష్ట జీవులైన రైతు, కార్మికులు, వృత్తిపని వారుగాని ఎవరైనా ఇద్దరి జీవన విధానాన్ని గురించి రాయాలి.

వృత్తి, నైపుణ్యం, వస్త్రధారణ, ఆహారవిధానం, సంప్రదాయాలవంటి వాటిలో ఏవైనా రెండింటిని వివరిస్తే మార్కులు ఇవ్వవచ్చును.

21. కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగడానికి

1) కుటుంబంలో ప్రతి ఒక్కరూ విలువలకు కట్టుబడి జీవించాలి.
2) సమాజస్థితి గతులనూ, ఆచారవ్యవహారాలను, సంస్కృతీ సంప్రదాయాలను పిల్లలు ప్రత్యక్షంగా విని, చూసి ఆకళింపు చేసుకొనేలా చెయ్యాలి.
3) స్వార్థపరతకు తావు కల్పించకుండా, మన భావనకు కుటుంబంలో అందరూ లోనై ఉండాలి.
4) కుటుంబ వారసత్వ భావనలు పిల్లలందరికీ అందించాలి.
5) కుటుంబ నేపథ్యం, గొప్పదనం పిల్లలందరికీ తెలిసేలా చెయ్యాలి.
6) కుటుంబంలో తాత నానమ్మలు కూడా భాగం అయితే అందం, ఆనందం వెల్లివిరుస్తుందనే విషయం గ్రహించాలి.

(ఇలా అర్థవంతంగా 8 వాక్యాలు రాస్తే మార్కులు ఇవ్వవలెను)

అజంతా చిత్రాల గొప్పదనం

1) అజంతా చిత్రాలలో స్త్రీల చిత్రాలు అశేషంగా ఉన్నాయి.
2) చిత్రాలలో బోధిసత్త్వుని అలౌకిక సుందర విగ్రహం, ఆయనను చిత్రించిన తీరుగొప్పది.
3) అజంతా చిత్రాలు ఒక విశాల ప్రపంచాన్ని, దాని ఆశా నిరాశలతో, రాగ విద్వేషాలతో, సంతోష విషాదాలతో కళ్ళకు కట్టినట్టు చూపుతున్నాయి.
4) బుద్ధునికి సంబంధించిన వివిధ జన్మలలోని ఘట్టాలను అజంతా చిత్రాలో చూడవచ్చు.
5) అజంతా చిత్రాలను చూసి, వివిధ భారతీయ జీవితాల్ని గురించి, సంస్కృతిని గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు.
6) అజంతా గుహలలో వెలితిగా కాస్తచోటు కనబడితే కళాతపస్వులు తమకుంచెతో ఇటొక గీతను, అటొక గీతను గీయడం ద్వారా సౌందర్య సృష్టి చేశారు.
7) గౌతమ బుద్ధుని కారుణ్య సందేశం కేవలం మానవుని వికాసానికే గాక పశుపక్ష్యాదుల జీవితాన్ని పునీతం చేయడం, తేజోవంతం చేయడం అజంతా చిత్రాల్లో చూడవచ్చు.
(ఇటువంటి 8 వాక్యాలు ప్రశ్నకు తగిన విధంగా జవాబు రాసినట్లయితే పూర్తి మార్కులు ఇవ్వవచ్చును.)

22. "హద్దులు – హద్దులు" నాటిక ద్వారా రచయిత ఇచ్చిన సందేశాన్ని రాయండి.

1) ఆహారం హద్దు మీరి తింటే అనారోగ్యం పాలవుతారు.
2) వేళాకోళాలు హద్దుమీరరాదు.
3) కోపం హద్దు దాటితే ప్రమాదానికి దారితీస్తుంది.

(ఈ విధంగా "ఖర్చులకు హద్దు ఉండాలని, లోభిత్వం పనికి రాదని, ఆలస్యానికి, తొందరకు, చాదస్తానికి హద్దులు ఉండాలి" అని విద్యార్థి ఇచ్చిన ప్రశ్నలకు అనుబంధంగా 8 వాక్యాలు రాస్తే మార్కులు ఇవ్వవచ్చును.)

(లేదా)

1) 'గుశ్వం' నాటికలో శిష్యులు అమాయకులు 2. వీరి పనులు ఎంతో వినోదాన్ని కలిగిస్తాయి.
2) పరమానందయ్య గారి శిష్యుల చర్యలు, చేష్టలు నవ్వు పుట్టిస్తాయి.
3) గుఱ్ఱము, అశ్వము, తురగము అనేవి పర్యాయపదాలని గ్రహించక 'గుశ్వము' అనే పదాన్ని పుట్టించారు.
4) బూడిద గుమ్మడి కాయను గుర్రం గుడ్డుగా భ్రమించి పదివరహాలు వెచ్చించి కొన్న అమాయకులు.
5) బూడిద గుమ్మడి కాయను మోసుకొస్తున్నప్పుడు భుజానికి బూడిద అంటుకున్నా గ్రహించలేని నిష్కపటులు.
6) కుందేలు పిల్లని గుర్రం పిల్లగా భ్రమించారు.
7) వీరు సృష్టించిన 'గుశ్వము' అనే పదం వారు చిరకాలము జానపద చరిత్రలో చిరకాలం

నిలిచారు.

(ఈ విధంగా అర్థవంతంగా 8 వాక్యాలు పాఠానికి అనుబంధంగా రాస్తే పూర్తి మార్కులు ఇవ్వవచ్చును.

23. సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు అర్థవంతంగా, విరామ చిహ్నాలు పాటించారో లేదో పరిశీలించాలి.

ఒక్కొక్క అక్షర దోషానికి 1/8 మార్కుల చొప్పున తగ్గించి మొత్తం గరిష్ఠంగా 2 మార్కులకు మించి తగ్గించరాదు.

విరామ చిహ్నాలు పాటించనందుకు ఒక్కొక్క దానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 2 మార్కులను మించి తగ్గించరాదు.

"తెలుగు భాషా దినోత్సవం" ఎలా జరుపుకున్నారో వివరిస్తూ మీ మిత్రునికి లేఖ

సంబోధనకు (1 మార్కు) స్థలం
తేది: (1 మార్కు)

పాఠశాలలో జరిగిన కార్యక్రమం 8 వాక్యాలో అర్థవంతంగా రాసినందుకు 4 మార్కులు

| | |
|---|---|
| చిరునామా | ఇట్లు |
| పేరు: | నీ మిత్రుడు |
| తరగతి: | పేరు: |
| పాఠశాల: | తరగతి: |
| గ్రామం: | పాఠశాల: |
| జిల్లా: | గ్రామం |
| (1 మార్కు) | (1 మార్కు) |

(లేదా)

శుభకార్యాలలో ఆహారపదార్థాల వృథాను అరికట్టడానికి ప్రజలను ఉద్దేశిస్తూ కరపత్రం

శీర్షిక : (1 మార్కు)

సంబోధనకు (1 మార్కు)

విషయమునకు (4 మార్కులు)
(8 వాక్యాలు)

ఆలోచనాత్మక ముగింపు (1 మార్కు)

ప్రచురించిన వారు మొదలైనవి

(1 మార్కు)

| | | | |
|---|---|---|---|
| 24. | బి | – | వేగము |
| 25. | ఎ | – | సువాసన |
| 26. | సి | – | ఎద, దెందము |
| 27. | డి | – | అంతరిక్షం |
| 28. | బి | – | సంవత్సరం, వాన |
| 29. | ఎ | – | రెక్క, వైపు |
| 30. | ఎ | – | గీము |
| 31. | బి | – | భిక్షము |
| 32. | సి | – | చేసిన + అంత |
| 33. | ఎ | – | పూచెన్ గలువలు |
| 34. | సి | – | ప్రకృతి యొక్క సౌందర్యం |
| 35. | డి | – | ద్విగు సమాసం |
| 36. | డి | – | మగణం |
| 37. | డి | – | యగణం |
| 38. | బి | – | చంద్రబింబం |
| 39. | ఎ | – | సంఘసంస్కర్తల చేత దురాచారాలు నిర్మూలించబడ్డాయి |
| 40. | సి | – | సంశ్లిష్ట వాక్యం |
| 41. | ఎ | – | సంయుక్త వాక్యం |

42. అర్థవంతమైన వాక్య ప్రయోగం చేసినందుకు

43. అర్థవంతమైన వాక్య ప్రయోగం చేసినందుకు

SET - I　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　IX 01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 1

## పార్టు - ఎ & బి

తరగతి: 9　　　　　(గరిష్ఠ మార్కులు: 40 )　　　　　సమయం: 2.45 గం॥

## మూల్యాంకన సూచనలు

I. అ) ఈ క్రింది పద్యంలోని ఒక దానికి ప్రతిపదార్థము రాయండి.　　　　4 మార్కులు

| | | |
|---|---|---|
| అక్కట | = | అయ్యో |
| లాతులైనన్ | = | ఇతరులైనను |
| పగతులైనను | = | శత్రువులైనను |
| చంపన | = | చంపటానికే |
| కోరనేల | = | కోరుకోవడమెందుకు |
| ఒండొక్క | = | వేరొక |
| తెఱంగు | = | మార్గము |
| లేదె | = | లేనే లేదా ? |
| అది | = | ఆ మార్గము |
| ఒప్పదె | = | ఉచితముకాదా ? |
| బంధు | = | చుట్టములు |
| సుహృజ్జనములు | = | స్నేహితులు |
| ఆదిక్కునన్ | = | ఆ పక్షమున (కౌరవ పక్షమున) |
| ఉన్నవారు | = | ఉన్నారు |
| గణుతింపక | = | ఈ విషయం లెక్కించక |
| సంపదకున్ | = | సంపద కొరకు |
| వధించి | = | చంపి |
| దూఱెక్కుట | = | నిందపొందడం |
| దోషమందుట+అను | = | పాపము మూటకట్టుకొనుట అనే |
| ఈ | = | ఇటువంటి |
| దురవస్థలకున్ | = | దుస్థితులకు |
| ఓర్వవచ్చునే | = | సహింపగలమా! |

♦ విద్యార్థి ప్రతి పదానికి అన్వయక్రమంలో తగిన విధంగా వ్రాసిన మార్కులనీయవచ్చును.

(లేదా)

| | |
|---|---|
| శ్రీ కాళహస్తీశ్వరా | = ఓ శ్రీకాళహస్తీశ్వరా |
| శివ | = ఓ శివా! |
| అవనీమండలిలోపలన్ | = ఈ భూమండలంలో |
| శివశివేతి | = శివ శివ అని |
| ఆభాషణ+ఉల్లాసికిన్ | = స్మరిస్తూ ఆనందించేవాడికి |
| పవి | = వజ్రాయుధము |
| పుష్పంబగు | = పుష్పం అవుతుంది |
| అగ్ని | = అగ్ని |
| మంచగు | = మంచుగా అవుతుంది |
| అకూపారంబు | = సముద్రము |
| భూమి స్థలంబవు | = నేలలా అవుతుంది |
| శత్రుండు | = శత్రువు |
| అతిమిత్రుడౌ | = మంచి స్నేహితుడవుతాడు |
| విషము | = విషము |
| దివ్యాహారము | = అమృతముగా |
| ఔన్ | = అవుతుంది |
| ఎన్నగాన్ | = పరిశీలించగా |
| నీనామము | = నీ పేరును స్మరించుట |
| సర్వవశ్యకరమౌ | = అన్నింటిని సులభ సాధ్యముగా చేయును. |

- **విద్యార్థి ప్రతి పదానికి అన్వయక్రమంలో తగిన విధంగా వ్రాసిన మార్కులనీయవచ్చును.**

**ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి భావం రాయండి.**

2. కులశైలంబులు పాదు పెల్లగిలి దిక్కూలంబునం గూలినన్
జలధుల్మేరల నాక్రమించి సముదంచద్భంగి నుప్పొంగినన్
జలజాత ప్రియ శీతభానులు యథా సంచారముల్దప్పినన్
దలకం డుబ్బడు చొప్పుదప్పడు భవద్భక్తుండు సర్వేశ్వరా!

**భావం:** సర్వేశ్వరా! కులపర్వతాలన్నీ చెల్లాచెదరైనా, సముద్రాలు హద్దులను దాటి ఉప్పొంగినా, సూర్యుడు గతితప్పినా నీ భక్తుడు చలించడు. అణుమాత్రం గర్వపడడు. నీతి మార్గాన్ని తప్పడు.

- **పాదభంగం లేకుండా అక్షర దోషాలు లేకుండా రాసిన పాదమునకు ½ మార్కు చొప్పున ఇవ్వవలెను. లేదా భావమునకు 2 మార్కులు నీయవలెను.**

(లేదా)

పగయడగించుటెంతయు శుభంబదిలెస్స యడంగునే పగం
పగ?వగగొన్న మార్గొనక పల్కక యుండగ వచ్చునే కడుం
దెగ మొదలెత్త పోవఁబగ దీర్పగ వచ్చినఁగ్రోర్యమొందు,నే
మిగతిఁదలంచినంబగకు మేలిమి లేమి ధ్రువంబుగేశవా!

**భావం:** విరోధాన్ని అణచివేయడం ఎంతో శ్రేయస్కరం. అది మంచిది. విరోధం వల్ల విరోధం అణగదు. పగనువహించి ఎదుటి వానిని బాధిస్తే అతడు ఏనాటికైనా పగను సాధించడానికి ప్రయత్నిస్తాడు. మరలా అతనితో తలపడకుండా ఉండడం సాధ్యంకాదు. అలాగని పగను నిర్మూలించడానికి ప్రయత్నిస్తే దారుణమైన పనులు చేయాలి. కాబట్టి ఏవిధంగా ఆలోచించినా పగవల్ల కీడేగాని మరే ప్రయోజనమూ లేదు. ఇది నిజం.

ఇ) పేరాచదివి జవాబులు రాయండి

3. అధ్యక్షత వహించినది శ్రీమతి పద్మావతీ దేవి గారు
4. శ్రీమతి సరోజినీదేవి
5. ఏప్రియల్
6. పై పేరానుసరించి విద్యార్థి అర్థవంతమైన ప్రశ్నను తయారుచేస్తే మార్కు నీయవలెను.

- **ప్రశ్నకు తగిన సరియైన జవాబునుకు ఒక మార్కు చొప్పున కేటాయించవలెను.**

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

**అ) ఈ క్రిందివానికి నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 18 మా॥**

7. స్వభాష రచయిత శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహారావు – ½
19వ శతాబ్దమునకు చెందినవారు – ½
సారంగధర, ప్రచండ చాణక్యము, విప్రనారాయణ సాక్షి మొదలైనవి వీరి ప్రసిద్ధ రచనలు – ½
వీరి శైలి అద్భుతమైన గ్రాంథిక భాషా ప్రవాహంతో సున్నితమైన వ్యంగ్యంతో, చురుక్కుమనే హాస్యంతో అలరారుతుంది – ½

- **కవి పేరు, కాలం, రచనలు, శైలి ఇత్యాదులకు 2 మార్కులు కేటాయించవలెను.**

8. నూరు పద్యాలు గల రచనను శతకం అంటారు – ½
నూరుగాని నూట ఎనిమిది పద్యాలు గాని ఉంటాయి శతక పద్యాలకు మకుటం ప్రధానం – ½
మకుటమంటే కిరీటం. ఇది శతక పద్యంలో పద్యం చివర ఉంటుంది. ఇది పదంగా గాని, పాదంగా గాని ఉండవచ్చు. – ½ శతకంలోని పద్యాలను ముక్తకాలు అంటారు. అనగా ఏ పద్యానికదే స్వతంత్రభావనతో ఉంటుంది. – ½

9. దుర్గుణాలుగల ధనవంతుని ఆశ్రయిస్తే కోరికలు తీరకపోగా నష్టం కలుగుతుంది. – 1

పడగమీద విలువైన మణి ప్రకాశిస్తూ ఉన్నప్పటికీ భయంకరమైన పాముతో కలిసి ఉండముకదా–1

10. ఏదైనా ఒక వస్తువును, పదార్థాన్ని పొందాలనుకోవడమే కోరిక – ½

ఏ విధంగానైనా ఆ కోరికను నెరవేర్చుకోగలమనే అనుకూల ధోరణియే నమ్మకం – ½

తన మీద తనకున్న నమ్మకమే తన ప్రయత్నం ద్వారా మంచి ఫలితాన్ని పొందాలనుకోవడమే ఆశపెట్టుకోవడం – ½

ఈ మూడు అంశాలు ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి. – ½

వీటిలో ఏ ఒక్కటి సరిగ్గా జరగకపోయినా ఫలితం పూర్తిగా సాధించలేం కాబట్టి ఈ మూడింటిపై పట్టుసాధించి మంచి ఫలితాలను సాధించవచ్చు – ½

♦ **విద్యార్థి ప్రశ్నలకు తగిన విధంగా సరియైన విధంగా జవాబులు రాసిన వాటికి తగినట్లు మార్కులు కేటాయించవలెను.**

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.**

11. ధర్మజుడు శ్రీకృష్ణునితో సంధి బడబరచమని చెప్పు మాటలు

- ఓ కృష్ణా! మిత్రులమైన మాపని చక్కబెట్టడానికి
- ఇదే తగిన సమయం. నీవల్ల యుద్ధం చేయనవసరం ఉండదు.
- మాకు రాజ్యభాగం ఇవ్వడానికి ఇష్టపడకపోతే కనీసం మేము తలదాచుకోవడానికి ఐదూళ్ళయినా ఇమ్మను చాలు.
- ఐదూళ్ళు ఇస్తాడో ఇవ్వడో తెలియదు. కాని గౌరవం నశించేటట్లు క్రూరంగా ప్రవర్తించలేదు. రాజ్యసంపద నాకెందుకంటే సన్నాశ్రయించిన బంధుజనులకు తగిన వసతులు కల్పించడానికి
- వారి తరులైనా విరోధులైనా చంపాలనుకోవడం ఎందుకు ఇంకోమార్గమేదైనా ఉంటుంది గదా. అటువైపు కూడా మాకు బంధువులూ స్నేహితులు ఉన్నారు. రాజ్యం కోసం వారితో తగవుపడడం మాటలుపడడం ఎందుకు?
- ఇతరులతో శత్రుత్వమంటూ ఏర్పడితే అది పామున్న ఇంట్లో కాపురమున్నట్లే, మనశ్శాంతి ఉండదు.
- విరోధాన్ని అణచివేయడం మంచిదే పగవల్ల పగ అణగదు. ఏ విధంగా ఆలోచించినా పగవల్ల కీడే తప్ప మేలుండదు.
- శత్రుత్వం వల్ల ప్రయోజనం ఉండదు. యుద్ధం జరగకుండా సంపద కావాలని కోరుకుంటున్నాను. యుద్ధం వల్ల ధన, వంశ నాశనాలు జరుగుతాయి.
- మా విషయంలో పక్షపాతం లేకుండా ధర్మాన్ని నీతిని అనుసరించి ఇరు పక్షాలను అభివృద్ధి చేకూరేలా మాట్లాడు.
- మా ఇరువురు గురించి తెలిసినవాడవు, కార్యసాధన విధానం తెలిసిన వాడవు. మాట్లాడే విధానం తెలిసిన వాడవు. నీకు ఉపాయం చెప్పడానికి నేనెంత వాడిని నీవు వెళ్ళిరా!

♦ పైన తెలిపిన అంశాలలో వేటిని విద్యార్థి తన సొంత మాటలలో వ్రాసిన దానికి తగిన విధంగా

**మార్కులను కేటాయించవలెను.**

(లేదా)

- నిర్మలమైన వెన్నెల కురుస్తున్నట్లు, పూలు కుప్పపోసినట్లు, తెల్లని విభూతి పొరలు పొరలుగా ఉన్నట్లు
- మత్యాలహారాన్ని కూర్చినట్లుగా, అమృతాన్ని పంచినట్లుగా పచ్చకర్పూరాన్ని అన్నివైపులా చల్లినట్లుగా
- నీలిమేఘాలన్నీ అలుముకున్నట్లుగా, నీలమణులు ఒకచోట పేర్చినట్లు నల్లకలువలు దిక్కులంతా విచ్చుకున్నట్లుగా
- తుమ్మెదలు మసురుకొన్నట్లుగా, నల్లని కొండలు పగిలి ముక్కలయినట్లుగా చీకట్లు వ్యాపించినట్లుగా శివుని నాట్యం సాగింది.
- ఆయన నాట్యం తామరపూలలా విప్పారి గొప్ప ఆనందాన్నిస్తుంది.
- శుభప్రదరూపంతో, శాస్త్రీయ సంపదతో నిండి ఉంది.
- తాజాపూల మొగ్గ లాగా, వికసించిన పువ్వుల్లా ఆయన నాట్యం ఎక్కువవుతుంది.
- తుమ్మెదలు మూసిన తామరలా, కొత్త రత్నాల్లాగ చక్కని నవ్వుల్లో ఎర్రని చిగురులా కనబడుతుంది.
- అలలు కదిలినట్లు, చిరుగాలి ఆకులు కదిలినట్లుగా, తామరపూలు కదిలినట్లు, శ్రావ్యమైన పరిమళ వీణలు మోగినట్లు, నెమలి అందమైన తన పింఛాన్ని విప్పినట్లు ఆయన ఆడుతున్నాడు. పాడుతున్నాడు.

♦ **విద్యార్థులు తన సొంత మాటలలో వ్యక్తపరిచిన ప్రశ్నానుకూల సమాధానమునకు తగిన విధంగా మార్కులు నీయవలెను.**

---

12.
- కలాంకు చిన్నప్పటినుంచే ఆకాశ రహస్యాలన్నా, పక్షుల వలె ఎగరాలనే ఆసక్తి ఎక్కువగా ఉండేది.
- ఏదో ఒక రోజు తను అలా ఎగరగలనని నమ్మేవాడు
- కలాం మద్రాసులో ఐ.ఐ.టిలో ఇంజినీరింగ్‌లో చేరాడు. అక్కడ ప్రదర్శన కొసం పెట్టిన రెండు పాత విమానయంత్రాలు ఆయనను ఆకర్షించాయి.
- స్పాండర్ మొదలైన ప్రొఫెసర్లు ఆయనను ప్రోత్సహించారు. వారి నిశిత బోధనవల్ల ఏరోనాటిక్స్ పట్ల జ్ఞాన తృష్ణను కలాంలో మేల్కొల్పారు.
- కలాం గురువుగారి ఆదేశం మేరకు ఆయన నిర్దేశంచినదానికన్నా ముందే విమాన నిర్మాణం డిజైన్ పూర్తి చేసి శ్రీనివాసన్‌గారి మెప్పుపొందాడు..

- మన విమానాన్ని మనమే తయారు చేసుకుందాం వ్యాసం రాసి ప్రథమ బహుమతి నందుకున్నారు.
- హిందుస్తాన్ ఎరోనాటిక్స్‌లో చేరి అనుభవాన్ని గడించారు. వైమానికి దళంలో ఉద్యోగంలో చేరి తన ఆశయ సాధనతో కృతకృత్యుడయ్యాడు.

(లేదా)

- కావ్యభాష అంటే కావ్యాలలో రచనకు ఉపయోగించే భాష.
- నన్నయ నుంచి చిన్నయ సూరి వరకు మహా కవులు తమ కావ్యరచనలో ఉపయోగించిన భాష కావ్య భాష.
- మనం మాట్లాడుకునే వ్యవహారంలో ఉపయోగించే భాష వ్యావహారిక భాష.
- ఈ వ్యావహారిక భాష ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంటుంది.
- కావ్య భాష వ్యాకరణ సమ్మతం. కావ్యభాషను అన్ని ప్రాంతలవారు అర్థంచేసుకోగలరు. ఒకే తీరుగా ఉంటుంది. స్థిరంగా ఉంటుంది.
- వ్యావహారిక భాష మాండలిక భేదాలుంటాయి. వ్యాకరణ భాషలాఉండదు. ఒక్కోప్రాంతంలో ఒక్కో విధంగా ఉంటుంది. మనం నిత్యం మాట్లాడేది కాబట్టి మార్పులు వస్తూ ఉంటాయి.
- ఉదాహరణలు ఇవ్వవచ్చు.
- **ప్రశ్నకు తగిన విధంగా విద్యార్థులు తమ సొంత మాటలలో జవాబులో వ్రాసిన తగినట్టు మార్కులు కేటాయించవలెను.**

## పార్టు - బి

| | | | |
|---|---|---|---|
| 13. | సి | – | చెట్టు |
| 14. | బి | – | పచ్చకర్పూరం |
| 15. | డి | – | నేస్తాలు – స్నేహితులు |
| 16. | బి | – | అనిశం |
| 17. | సి | – | నెమ్మి |
| 18. | డి | – | చంద్రుడు – ప్రభువు |
| 19. | బి | – | దాశరథి |
| 20. | ఎ | – | నీటి నుండి పుట్టినది |
| 21. | సి | – | ఇంతి |
| 22. | బి | – | ఉపాధ్యాయుడు |
| 23. | సి | – | సమయము + ఇది |
| 24. | డి | – | గుణ సంధి |
| 25. | సి | – | నల్లనైన కలువ |
| 26. | బి | – | షష్ఠి తత్పురుష |
| 27. | సి | – | 13 |
| 28. | బి | – | 'జ' గణం |
| 29. | బి | – | చంపకమాల |
| 30. | డి | – | దృష్టాంత |
| 31. | ఎ | – | వృత్త్యానుప్రాస |
| 32. | సి | – | ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పుట |

SET - I

IX 01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2019 - 20)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 1

## పార్టు - ఎ & బి

తరగతి: 10 (గరిష్ఠ మార్కులు: 40 ) సమయం: 2.45 గం॥

### మూల్యాంకన సూచనలు

- అక్షర దోషాలను ఒక్కొక్కదానికి 1/8 మార్కులు చొప్పున తగ్గించాలి. గరిష్ఠంగా 1 మార్కు కంటే తగ్గించరాదు.
- సరైన విరమ చిహ్నాలు పాటించనట్లయితే దోషాలను ఒక్కొక దోషానికి 1/8 మార్కులు చొప్పున గరిష్ఠంగా 1 మార్కు కంటే తగ్గించరాదు.

సెక్షన్-I

I. అవగాహన – ప్రతిస్పందన : అన్వయ క్రమాన్ని పాటిస్తూ, ప్రతి పదానికి అర్థం రాయవలెను.

ప్రతి పదార్థం

| | | |
|---|---|---|
| ఆ+ ఏమి | = | ఆ ఏమిటి? |
| పుణ్యావాసమున్ | | |
| పుణ్య+ఆవాసము | = | పుణ్యానికి నిలయమైన |
| ఒక | = | ఒక |
| రాణి వాసమును | = | రాణి వాసాన్ని |
| తెచ్చినావా | = | బందీగా తీసుకొచ్చావా? |
| ఏ హైందవుడు+ఐననూ | = | హైందవుడు ఎవడైనా |
| ఈ గతిన్ | = | ఈ విధంగా |
| అమర్యాదన్ | = | మర్యాద తప్పి |
| ప్రవర్తించును + ఏ | = | ప్రవర్తిస్తాడా? |
| మా + ఆజ్ఞన్ | = | నా ఆజ్ఞను |
| గమనింపవు + ఓ | = | గమనించ లేదా? (పట్టించుకోలేదా?) |
| జయ | = | యుద్ధంలో పొందిన విజయమనే |
| మద+ఉన్మాదంబునన్ | = | గర్వం మత్తులో |
| రేగి | = | ఉద్రేకించి |
| నీ | = | నీ యొక్క |

| | | |
|---|---|---|
| ఆయుః+సూత్రములు | = | ప్రాణాలనే సూత్రాలు (దారాలు) |
| ఈవ | = | నీవే |
| ద్రుంచు[illegible]కొనెదు+ఓ | = | తెంచుకుంటావా? |
| ఔద్ధత్యము | = | ఈ తెగింపును (గర్వమును) |
| ఓర్వన్+చుమీ | = | సహించను సుమా ! |
| | | (లేదా) |
| తన చూపు | = | తన కంటి చూపును |
| అంబుధి మీదన్ | = | సముద్రం పై |
| చాచి | = | బాగా ప్రసరింప జేసి |
| శ్రవణ ద్వంద్వంబున్ | = | చెవుల జంటను |
| రిక్కించి | = | నిక్కించి (నిక్క పొడిచేటట్లు చేసి) |
| చంచద్భుజముల్ | = | కదులుతున్న విశాలమైన భుజములను. చేతులను. |
| కటీ సీమంబులన్[illegible] | = | [illegible] పై గట్టిగా |
| [illegible]న్ | = | తనతోకను |
| నభోవీధికిన్ | = | ఆకాశము వైపుగా |
| పెంచి | = | పెంచి |
| అంఘ్రులు | = | పాదములు |
| ఇఱియంగాన్+పెట్టి | = | బిగించి పెట్టి |
| బిట్టు+ఊది | = | గట్టిగా గాలి పీల్చి |
| గ్రక్కునన్ | = | వెంటనే |
| అక్కొండ (ఆ+కొండ) | = | ఆ మహేంద్రపర్వతము |
| అడంగన్ | = | అణగి పోయేటట్లు |
| త్రొక్కి | = | కాళ్ళతో తొక్కి పెట్టి |
| పయికిన్ | = | ఆకాశములోనికి |
| కుప్పించి | = | ఎగిరి |
| లంఘించున్ | = | దూకెను |

2. ♦ క్రింది పద్యాలలో ఒక దానికి పాద భంగము లేకుండా పూరించినందుకు 2 మార్కులు

♦ భావం రాసినందుకు 2 మార్కులు

<u>పద్యం:</u>

కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ
డు కు వజ్రంబు శరీష పుష్పములచే నూహించు భేదింపఁదీ
పురచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁదెల్పు నెవ్వడు సుధాధారానుకారోక్తులన్

**భావం:** తామరపూవు కాండములతో మదపుటేనుగును బంధించాలని ఆలోచించేవాడు, దిరిసెనపువ్వు కొనతో వజ్రమును కోయటకు ప్రయత్నించేవాడూ, ఒక్క తేనే బొట్టుతో ఉప్పు సముద్రపు నీటిని తియ్యగా మార్చాలనకునేవాడితోనూ, మూర్ఖులను మంచి మాటలతో మార్చాలని ప్రయత్నించేవాడు కూడా మూర్ఖులతో సమానులవుతారు.

(లేదా)

<u>పద్యం:</u>

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణ భూమిఁగాలమ
న్గురువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుటెం
దెరయన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్

**భావం:** ప్రకాశించే చుక్కల పూలతో అలంకరింపబడిన ఆకాశమనే రంగస్థలం మీద, కాలమనే సూత్రధారి ప్రయత్నం వల్ల దిక్పాలక సమూహం ముందు నిశాసతి సరసంగా నటిస్తూ ఉంది. ఆ సమయంలో పశ్చిమ దిశాతీరంలో కొత్తకాంతి ఆమెకు అడ్డుగా ఎత్తిన ఒక విధమైన ఎర్రని తెరలాగా అలరారుతూ ఉంది.

<u>**పరిచిత గద్యం – జవాబులు**</u>

3. పులోమావి శాతవాహన వంశానికి చెందినవాడు
4. ధరణికోట రాజులకు రుద్రమదేవి పరిచయాల ... దేవి
5. అమరావతిని అత్యంత వైభవోపేతమైన రాజధానిగా తీర్చిదిద్దిన వారు జమిందారు వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు గారు.
6. ఐచ్ఛికము. (అర్థవంతమైన ప్రశ్నతయారికి)

<u>**పరిచిత గద్యం – జవాబులు**</u>

7. నీరు నళినీదళం మీద పడితే ప్రకాశిస్తుంది.

8. శుక్తి

9. అధముడిని కవి కాలిన లోహము మీద పడిన (తప్త లోహము) నీటి బిందువుతో పోల్చాడు.

10. ఐచ్ఛికము. (అర్థవంతమైన ప్రశ్నతయారికి)

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

**<u>11 నుండి 17 లఘు ప్రశ్నలకు సమాధానాలు</u>**

- అక్షర దోషాలు లేకుండా ఉండవలెను.
- సందర్భోచితంగా భావ ప్రకటన వ్యక్తము చేసిన సమాధానాలకు మార్కులు కేటాయంచవలెను.
- సందర్భోచిత మరియు సంబంధిత వాక్యములకు (సమాధానాలకు) మార్కులు కేటాయించవలెను.

11. రచయిత – పరవస్తు చిన్నయ

కాలం – 19 వ శతాబ్దం

బిరుదు – సూరి

ఇతర రచనలు – బాలవ్యాకరణము, నీతి చంద్రిక మొదలైనవి.

12. బీద రైతులు శ్రమపడి పండించిన ఫలసాయాన్ని భూకామందులు దోచుకుంటున్నారు. నిజానికి శ్రమ పడే వారికే [illegible]నే హక్కు ఉండాలి కాని ఇక్కడ శ్రమ ఒకరిది ఫలితం మాత్రం మరొకరిది అవుతుంది అని [illegible]ఉద్దేశం.

13. అర్థములు నిత్యములు కావు అంటే ధనము శాశ్వతంగా ఉండదని అర్థం. యౌవనము ఘురీ వేగ తుల్యము. అంటే వయస్సు ప్రవాహ వేగం కలిగిన సెలయేరు వంటిది. ఈ మాటలు నిత్యములు కనుక మంధరుడు పలికన మాటలను సమర్థిస్తాను.

14. ఒక గ్రంథాన్ని, ఆ గ్రంథ నేపథ్యాన్ని, లక్ష్యాలను పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయితగాని, వేరే రచయిత లేదా విమర్శకుడు రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అంటారు. దీనికి ముందుమాట, ప్రస్తావన, తొలి పలుకు, మున్నుడి, ఆముఖం……… మొదలైన పేర్లు కలవు.

15. సీతాన్వేషణలో రామలక్ష్మణులు కిష్కింగకు చేరుకుంటారు.

సుగ్రీవునితో స్నేహం చేస్తారు.

సుగ్రీవుడు సీతను వెదకడానికి వానర సైన్యమును పంపుతాడు.

ఆంజనేయుని బృందం దక్షిణ దిశకు వెళ్తుంది.

జాంబవంతుని ప్రోత్సాహంతో ఆంజనేయుడు మహేంద్రగిరి నుండి సముద్ర లంఘనానికి సిద్ధమౌతాడు.

16. అమృత సముద్రము మీదుగా కాకి ప్రయాణము చేస్తున్నప్పుడు ఆ సముద్రంలో అది రెట్ట వేసిననూ సముద్రానికి ఏ లోటు రాదు. ఎలాగంటే ధర్మావలంబి అయిన మానవుణ్ణి, ఒక నీచుడు చాలా హీనములైన మాటలచే నిందించినా ధర్మవర్తునికి ఏ మాత్రం లోపం రాదు.

17. 1) త్రిమూర్తులను తన పాతివ్రత్యంతో చంటి బిడ్డలుగా చేసి వారికి జోలపాడిన మహనీయురాలు అనసూయ.

2) యమ ధర్మ రాజు పాశాన్ని ఎదిరించి తన భర్త ప్రాణాన్ని రక్షించుకున్న పావన చరిత సావిత్రి.

3) భగభగ మండే అగ్ని గుండంలో కూడా పూలరాశిలో తిరిగినట్లు తిరగాడిన పతివ్రత సీత.

4) భర్త కోసం సూర్య భగవానుని ఉదయించకుండా నిలిపిన పుణ్యస్త్రీ సుమతీ.

ఈ విధంగా భారత దేశమునకు అదృష్టకల్పలతలని స్త్రీలను ప్రస్తుతించాడు శివాజి.

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.**

18) 1. సూర్యస్తమయం కాగానే పద్మాలు ముడుచుకున్నాయి. చీకటి బాగా పెరిగి జగత్తు అంతా కాటుక నింపిన బరిణలా కనిపిస్తుంది.

2. చంద్రుడు ఉదయించాడు. వేన్నెల ప్రవాహం పాల సముద్రంలా విస్తరించింది.

3. ఆకాశమనే వృక్షానికి గల దిక్కులనే కొమ్మలలోని నక్షత్రాలనే పూలు కోయడానికి తన కరములతో ఉత్సాహంగా ఆకాశంలో పాకుతున్నాడు.

4. వెన్నల పాల సముద్రంలో దిశలు, ఆకాశం ముంచుతున్న నెలవంక శేషపాన్పులా కనువిందు చేసింది.

5. చంద్రునిలోని మచ్చ విష్ణువువలె కన్పించింది

6. వెన్నెల అనే సముద్రం చంద్రకాంత శిలలను తడుపుతూ, చక్రవాకపక్షుల రెక్కల వేగం పెంచుతూ, విరబూసిన కలువలను ఆకర్షిస్తూ, అనేకవిధాల అందగించింది.

(లేదా)

**శివాజి వ్యక్తిత్వం: వ్యక్తిత్వం అంటే మాటకూ, చేతకూ తేడా లేనితనం.**

- **ధర్మమూర్తి**: శివాజి మహారాజు ధర్మప్రభువు. శత్రుదుర్గాలను జయించనప్పుడు అక్కడ స్త్రీలను అవమానించవద్దనీ, తన సర్దారులను ఆజ్ఞాపించాడు.
- **తప్పు చేస్తే శిక్ష**: అబ్బాజీ సోనదేవుడు కళ్యాణి దుర్గ అంతఃపుర స్త్రీని బంధించి తెచ్చినందుకు కోపించి శివాజీ అతడి ప్రాణాలు తీస్తానని హెచ్చరించాడు.
- **పశ్చాత్తప్త హృదయుడు**: తన సర్దారు యవనకాంతను బంధించి తెచ్చినందుకు బాధపడి, తన సర్దారు తప్పులను తనదిగా భావించి యవన కాంతను క్షమాపణకోరాడు.
- **క్షమామూర్తి**: విజయోత్సాహంతో తన వల్ల తప్పు జరిగినతప్ప దురుద్దేశంలేదని, తనను క్షమించమని కోరిన సోనదేవుడిని క్షమించిన క్షమామూర్తి.

**19. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి కారణాలు:**

1. 20 వ శతాబ్దంలో సామాజికాభివృద్ధిలో స్త్రీలది తిరుగులేని స్థానం.
2. స్త్రీలు చేసిన పోరాటాలు. వారు పాలుపంచుకున్న ఉద్యమాలు ఎన్నో ఉన్నాయి.
3. 20 వ శతాబ్దంలో మొదటి సారి చదువుకున్న స్త్రీలు స్త్రీ విద్యకోసం ఉద్యమించిన స్త్రీలు ప్రదర్శించిన సాహసం అనన్యసామాన్యం.
4. మొదటితరం డాక్టర్లూ, శాస్త్రవేత్తలు ఇలా ఎన్నో రంగాలలో స్త్రీలు కృషి చేసారు.
5. 20 వ శతాబ్దంలో చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు తిరుగులేని స్థానాన్ని పొందారు.

(లేదా)

పల్లెలు ప్రశాంత జీవన సౌఖ్యానికి పుట్టిళ్ళు.

1. చక్కని గాలి, ఎండ, ప్రకృతిశోభ, పచ్చని పంట పొలాలతో పల్లెటూళ్ళలో జీవనం ప్రశాంతంగా ఉంటుంది.
2. పాడి పంటలు, కూడు, గూడు, గుడ్డ అన్ని లభిస్తాయి.
3. పండుగలు, పెళ్ళిళ్ళు, తీర్థాలు చక్కని ఆటపాటలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల నాట్యాలు ఆనందాన్ని ఇస్తాయి.
4. ఒకరినొకరు బంధుత్వంతో పలకరించుకొంటూ కష్టసుఖాలనుపాలు పంచుకొంటూ పరస్పరం సహకరించు కొంటూ ఉంటారు.
5. "పల్లె సీమలు" దేశ ప్రగతికి పట్టు గొమ్మలు" అని మహాత్మగాంధీ గారు అన్నారు.
6. దేశాభివృద్ధికి మూలమైన వ్యవసాయం పల్లెలోనే సాగుతుంది.

## III. భాషాంశాలు:

20. అతిశయోక్తి అలంకారం

లక్షణం: ఉన్న విషయాన్ని అధికం చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

21. ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మునెదిచ్చి నా

22. ఈ పద్యపాదం శార్ధూల వృత్తమునకు చెందినది

లక్షణాలు:

1. ఇది వృత్త పద్యము, నాలుగు పాదాలు సమానం
2. ప్రతి పాదంలో మ,స.జ,స,త,త,గ అనే గణాలు వరుసగా వస్తాయి.

3. 13వ అక్షరం యతి స్థానం.

4. ప్రాస నియమం కలదు.

(లేదా)

ఉరుగు ణవంతు డొడ్లుత నకొండ పకార ముసేయు నప్పుడుల

22. ఈ పద్య చంపకమాల వృత్తమునకు చెందినది

<u>లక్షణాలు:</u>

1. ఇది వృత్త పద్యము, నాలుగు పాదాలు సమానం
2. ప్రతి పాదంలో న,జ,భ,జ,జ,జ,ర అనే గణాలు వరుసగా వస్తాయి.
3. 11వ అక్షరం యతి స్థానం.
4. ప్రాస నియమం కలదు.

# పార్టు - బి

22. దగ్గర
23. వెన్నెల
24. కరి
25. ఆదేశము, ఉత్తరువు
26. రంధ్రము, దోషము, వివరణ
27. స్వభావము చేతనే ఐశ్వర్యము కలవాడు
28. జాతర
29. కార్యము
30. అతి+అంత
31 సరసము+మాట, పుంప్వాదే
32. అవ్య భావ సమాసం
33. సూర్యచంద్రులు